# యవే ఎలోహిమ్ నిన్ను ఆశీర్వదించును... నీవు నిశ్చయముగా సంతోషింపవలెను...

ద్వితియోపదేశ కాండము 16 : 15





## September / సెప్టెంబర్ 2010

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | రోష్ కొదేష్ 10 నెల పొడుపు | 11 10 లేదా 11 వ కావచ్చు |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |
| | | | | | | |

## October / అక్టోబర్ 2010

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | రోష్ కొదేష్ 9 నెల పొడుపు |
| 10 యోమ్ తెరువ - శృంగధ్వని | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | యోమ్ కిపుర్ 19 పాపప్రాయశ్చిత్తార్థ దినము | 20 | 21 | 22 | 23 |
| ఎతనీమ్ - 15 24 సుక్కొత్ - పర్ణశాలలు | ఎతనీమ్ - 16 25 | ఎతనీమ్ - 17 26 | ఎతనీమ్ - 18 27 | ఎతనీమ్ - 19 28 | ఎతనీమ్ - 20 29 | ఎతనీమ్ - 21 30 |
| ఎతనీమ్ - 22 31 అతి పరిశుద్ధ దినము | | | | | | |

### సబ్బాతు దినము యొక్క ఆశీర్వాదము

ఆది యందు ఎలోహిం ఆరు దినములలో సృష్టి పనియంతటిని చేసి ఏడవ దినమున విశ్రమించెనని బైబిలు మనకు బోధించుచున్నది, ఆది కాండము 2:1-3 ఇది వారములోని ఏడవదిన ఆవిర్భావము. బైబిలు ఉనికిలో చూస్తే "మరియు ఎలోహిం ఏడవదినమును ఆశీర్వదించి శుద్ధీకరించెను." మానవులందరికి కొరకు ఇదే నేటికి ఆశీర్వాదకరమై యున్నది.

(విజ్ఞాన) యెషయా 56:2 మనకు బోధించుచున్నది." నేను నియమించిన విశ్రాంతి దినమునే అపవిత్రపరచకుండ దానిననుసరించుచు ఏ కీడు చేయకుండ తన చేతిని బిగపట్టువాడు ధన్యుడు. యవే తన చేతితో నిత్యమైన నిబంధనలను ధర్మశాస్త్రమును రెండు పలకల మీద వ్రాసెను. ఈ పది ఆజ్ఞలలో నాల్గవ ఆజ్ఞ బోధించునదేమనగా "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచు కొనుము"

మన రక్షకుడైన యషుఅ మెస్సియ్యను ధర్మశాస్త్రములోని ప్రతిదానిని అమలు చేసెను. లూక 4:16 "తన వాడుక చొప్పున విశ్రాంతి దినమున సమాజ మందిరములోనికి వెళ్ళి చదువుటకై నిలిచియుండెను." ఈ యుగ సమాప్తి పూర్తి అయిన తర్వాత రక్షించబడిన ప్రతి మనుష్యుడు సబ్బాతు దినము యొక్క ఆశీర్వదముతో యవే రాజ్యమున సంతోషముతో ఉండును.

"నేను సృజింపబోవు కొత్త ఆకాశమును కొత్త భూమియు నిలయముకాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును. ఇదే యవే వాక్కు ప్రతి నెలపొడుపు దినమునను ప్రతి విశ్రాంతి దినమునను నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరని యవే సెలవిచ్చుచున్నాడు.

ఆదియందే విశ్రాంతి దినము సృష్టించబడెను. పది ఆజ్ఞలలో ఈ విషయం వెల్లడి చేయబడెను. యషుఅ మెస్సియ్యకూడా దీనిని చేసెను (ఆచరించెను) నూతన భూమి, నూతన ఆకాశము నందు కూడా విశ్రాంతి దినము ఆచరించబడును. కనుక ఏ దినము సబ్బాతు దినము (విశ్రాంతి దినము) మనము ఏ డిక్షనరీని గాని (ఎన్‌సైక్లోపెడియా) విజ్ఞాన సర్వస్వం నందు గానీ చూస్తే వారములో ఏడవరోజు శనివారమని తెలియజేయును. యూదులు పాటించే పరిశుద్ధ దినమయిన శనివారము ద్వారా ఈ విషయం విశదపరచబడెను.

చాలా మంది క్రైస్తవులు మెస్సియ్య సమాధినుండి తిరిగి లేచనని ఆదివారము (సబ్బాతు దినముగా)ను పాటిస్తున్నారు. కానీ బైబిలు లేఖనాలలో ఎక్కడైనా ఇలా చేయమని ఉండెనా? నేటికి విశ్రాంతి దినము సర్వమానవాళికి ఒక ప్రత్యేకమైన ఆశీర్వదమైయున్నది.

"విశ్రాంతి దినమును అపవిత్ర పరచకుండ ఆచరించుచు నా నిబంధనను ఆధారము చేసికొనుచు యవే దాసులై యవే నామమును ప్రేమించుచూ ఆయనకు పరిచర్య చేయవలెనని ఆయన పక్షమున చేరు అన్యులను నా పరిశుద్ధ పర్వతమునకు తోడుకొని వచ్చెను" యెషయా 56:6,7